
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం/డిసెంబర్/17/2022
https://vijayamdaily.com



## ఇక నుంచి..




# 'ఇది నా అడ్డా'



మాట్లాడుతున్న వైఎస్ విజయమ్మ

- నేను మీ బిడ్డను..రాజన్న బిడ్డను
- పాలేరు మట్టి మీద ఒట్టు..పభుత్వ ఏర్పాటు పాలేరు నుంచే స్టాట్
- నిత్యం మీతోనే ఉంటా.. మీ కోసం కోట్లాడుతా..
- రాజన్న రాజ్య స్థాపన కోసం విరామం లేకుండా పనిచేస్తా
- పేద ప్రజల ప్రభుత్వం రావాలంటే రాజన్న రాజ్యం రావాలి
- పేద ప్రజల బతుకులు మారాలంటే రాజన్న రాజ్యం రావాలి
- సంచలన ప్రకటన చేసిన వైఎస్ షర్మిళ
- ఉదయించే సూర్యుడు షర్మిళ..
- అడ్డుకోవాలనుకోవడం మూర్ఖత్వమే: విజయమ్మ
- ఖమ్మం రూరల్ మండలంలో క్యాంప్ కార్యాలయంకు భూమిపూజ చేసిన వైఎస్ షర్మిళ, విజయమ్మ

3లో..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



నేను మీ బిడ్డను.. రాజన్న బిడ్డను.. మీ అందరి అభిమాన నాయకుడి బిడ్డను.. ఇక నుంచి ఇది నా అడ్డా... పాలేరు గడ్డా.. పాలేరు మట్టి మీద ఒట్టేసి చెబుతున్నా.. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు పాలేరు నుంచే నాంధి పలుకుతున్నాం.. ఈ రోజు చేసిన భూమి పూజ.. ప్రభుత్వ ఏర్పాటుకు చేసే పూజ.. మీ అందరి అశీస్సులు నన్ను ప్రభుత్వాన్ని అందిస్తాయి.. రాబోయేది రాజన్న రాజ్యమే.. మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి..హక్కున చేర్చుకోండి.. అద్భుత విజయాన్ని అందించి అసెంబ్లీకి పంపిస్తే.. పాలేరు గడ్డ బిడ్డ ప్రభుత్వాన్ని నడిపించే నాయకురాలు కావాలి.. అందుకే మీ బిడ్డను ఆశీర్వదించండి.. అంటూ వైఎస్ షర్మిళ ఉద్వేగభరిత ప్రసంగంతో అదరగొట్టారు.



# కేంద్రంపై నామ 'గర్జన'

- -బల్క్ డ్రగ్ ప్రాజెక్టుపై కేంద్రానిది రెండు నాల్కల ధోరణి
- -ఇచ్చామంటూనే లేదంటున్నారు ?
- -బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ ఇస్తారా ? లేదా ?
- -తెలంగాణా సమాజానికి తేల్చి చెప్పండి
- -మా పై ఎందుకీ వివక్ష?
- - ప్రాజెక్ట్ మాకెందుకు ఇవ్వరు...
- -పార్లమెంట్ లో కేంద్రంపై నామ మండిపాటు

2లో..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామ నాగేశ్వరరావు

## ప్రచారం పుల్ ..
# ఏర్పాట్లు నిల్

- -నాలుగుగంటల పాటు ఎండలో మగ్గిపోయిన జనం
- -నిండు ఎండలో షర్మిళ, విజయమ్మ ప్రసంగం
- -కొట్టోచ్చినట్లు కనిపించిన జనసమీకరణలో వైఫల్యం
- -ఇబ్బందులు పడిన జర్నలిస్టులు

2లో..



# కేంద్రంపై నామ ‘ గర్జన’



ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 16(విజయంన్యూస్): తెలంగాణాకు దక్కాల్సిన బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టును ఎందుకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని నిగ్గదీశారు. బల్క్ డ్రగ్ పార్క్ అంశంపై శుక్రవారం జరిగిన చర్చలో ఎంపీ నామ పాల్గొన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం చూపిస్తున్న వివక్షతపై గర్జించి, వివక్షతపై నిలదీశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు, వసతులు పుష్కలంగా ఉన్నా మంజూరీలో ఎందుకు నాన్చుతున్నారని నామ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బల్క్ డ్రగ్ పార్క్ కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్ణీత సమయంలోనే కేంద్రానికి దరఖాస్తు చేసిందని, అయినా మంజూరీలో ఎందుకు వివక్షత చూపిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు, వసతులు కలిగిన హైదరాబాద్ నగరం ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంతో అనువైనదని, గతంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఈ విషయమై పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశారని నామ గుర్తు చేశారు. కరోన కీలక సమయంలోనే దేశానికి హైదరాబాద్ నుంచి భారీ ఎత్తున వ్యాక్సిన్లు సరఫరా చేసిన చరిత్ర తెలంగాణకు ఉందని అన్నారు. తెలంగాణాకు బల్క్ డ్రగ్ పార్క్ ను మంజూరు చేసే విషయంలో కేంద్రం రెండు నాల్కుల ధోరణిని అవలంభిస్తుందని దుయ్యబట్టారు. కేంద్రం ఈ రోజు పార్లమెంట్ సాక్షిగా ఈ అంశంపై అబద్దపు ప్రకటన చేసి, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందన్నారు. కేంద్రం ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలంగాణకు బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టు ఇస్తున్నట్లు ఎక్కడా పేర్కొనలేదని, కానీ పార్లమెంట్లో సంబంధిత కేంద్ర మంత్రి చేసిన ప్రకటనలో మాత్రం తెలంగాణకు ప్రాజెక్టు ఇస్తున్నట్లు, పైగా ఇందుకోసం రూ. 1000 కోట్లు కేటాయిస్తున్నట్లు అబద్దపు ప్రకటన చేయడం దేనికి నిదర్శనమని నామ ప్రశ్నించారు. ఈ విధంగా కేంద్రం ఎందుకు వ్యవహరించాలని నామ నిగ్గదీశారు. పార్లమెంట్ లోపల ఒక రకంగా, లిఖిత పూర్వక స్టేట్మెంట్లో మరో రకంగా చెబుతున్నారని, ఇలా ఎందుకు చేస్తున్నారో స్పష్టం చేయాలని నామ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్రం చేసిన ప్రకటన అస్పష్టంగా ఉందని,స్పష్టత లేదన్నారు. తెలంగాణ సమాజాన్ని అయోమయానికి గురి చేసే విధంగా ఉందన్నారు. అసలు తెలంగాణకు బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టు మంజూరు చేస్తున్నారా ? లేదో స్పష్టం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ నగరం పెట్టింది పేరన్నారు. ప్రస్థుతం ఇతర దేశాల నుంచి బల్క్ డ్రగ్స్ను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్న తరుణంలో బల్క్ డ్రగ్ ప్రోత్సాహక పథకం కింద హైదారాబాద్లో ఈ ప్రాజెకు ఏర్పాటు అవసరమని అన్నారు. హైదరాబాద్ లాంటి చోట ఈ ప్రాజెక్టును నెలకొల్పడం వల్ల ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబందించి కేంద్రం వద్ద ఉన్న ప్రతిపాదనలు ఏమిటో వెల్లడించాలని నామ కోరారు. ఇంత వరకు ఏఏ రాష్ట్రాలకు అనుమతి ఇచ్చి, నిధులు విడుదల చేశారో స్పష్టంచేయాలని పేర్కొన్నారు. అసలు ఇందుకు సంబంధించి, అర్హతా ప్రమాణాలు ఏమిటో వెల్లడించాలని నామ పట్టుబట్టిన నేపథ్యంలో కేంద్రం పార్లమెంట్ లో ఆస్పష్టమైన ప్రకటన చేసింది

## సింగరేణి ప్రభావిత ప్రాంతాల సంక్షేమ నిధులు ఇతర ప్రాంతాలకి తరలించ వద్దు

### కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన టిపిసిసి కోటూరి మానవతారాయ్.



ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 16(విజయంన్యూస్):
బండి శోభనా చలం జూనియర్ కళాశాల కి విచ్చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ కి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ శుక్రవారం సింగరేణి ప్రభావిత ప్రాంతాల సంక్షేమ నిధులు ఈ ఏడాది ఇతర ప్రాంతాలకి తరలించకుండా సత్తుపల్లి నియోజకవర్గం లో ఖర్చు చేయాలని వినతిపత్ర ని అందజేస్తారు .అదేవిధంగా సింగరేణి బాంబ్ పేళుళ్ళ మూలంగా స్థానిక వెంగళరావు నగర్,ఎన్.టి.ఆర్.నగర్,విరాట్ నగర్,కొత్తూరు,రేజర్ల కిష్టారం లలో కూలిపోయిన కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న,దెబ్బతిన్న ప్రతి బాదిత ఇంటికి పదిలక్షల నష్టపరిహారం ఇప్పించాలని మానవతారాయ్ కలెక్టర్ ని కోరారు.లేకపోతే ఆందోళన తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు, సత్తుపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సత్తుపల్లి మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఫజల్ బాబా,రేజర్ల దేశిరెడ్డి బాల కృష్ణారెడ్డి,పున్నమ్మ మోరుబోయిన ప్రసాద్ యాదవ్,ముద్దు, గుర్రాల దేవప్రియుడు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం ఫుల్ .. ఏర్పాట్లు నిల్



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

వైఎస్ఆర్ టీపీ పార్టీకి, వైఎస్ షర్మిళమ్మ రాజకీయ జీవితాన్ని అందించే కార్యక్రమం.. రాజకీయ అరగ్రేటం చేసే నియోజకవర్గంలో నివాసం కోరకు చేసే భూమి పూజ కార్యక్రమం.. యావత్తు రాష్ట్రం పాలేరు వైపు చూస్తున్న క్షణం.. ఏం జరుగుతుందా..?అని కన్నేసిన ప్రభుత్వ పెద్దల.. మొదటి రాయి వేస్తున్నారంటేనే రాజకీయ రణరంగంలోకి అడుగుపెడుతున్నారని అర్థం.. అలాంటి కార్యక్రమం ఎలా ఉండాలి..? మొదటి కార్యక్రమాన్ని ఏ విధంగా సక్సెస్ చేయాలి.. ఎంతజన సమీకరణ చేయాలి.. ఎంత ప్రచారం అందించాలి.. కానీ శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన భూమి పూజ కార్యక్రమం ఎంతో మందికి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. షర్మిళ పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు.. పాలేరు నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారనుంది.. చతుర్మిక పోటీ ఉంటుందని మీడియాలో దంచికొట్టినప్పటికి.. ఆ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవడంలో వైఎస్ఆర్ టీపీ వెనకబడిందనే చెప్పాలి.. కార్యక్రమ నిర్వహాణలో పార్టీ నాయకత్వ లోపం కొట్టోచ్చినట్లు కనిపించిందని పలువురు ఆ పార్టీకి చెందిన వారే బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆసహానం వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపించింది.. ఏర్పాట్లలో చాలా వైఫల్యాలు ఉన్నాయి. షర్మిళ రావడమే కాకుండా విజయమ్మ కూడా ఈ కార్యక్రమానికి వస్తున్న తరుణంలో పస్ట్ ఈజ్ బెస్ట్ లా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది.. కానీ నాయకత్వంలో సమన్వయలోపం కనిపించిందని పలువురు నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. చాలా ఈజీగా కార్యక్రమాన్ని ముగించారనే చెప్పాలి. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ సీఎం అని చెప్పకుంటున్న గొప్ప నాయకుడి భార్య విజయమ్మ, ఆమె కుమార్తే, వైఎస్ఆర్ టీపీ అధినేత్రి షర్మిళ తొలిసారిగా పాలేరు నియోజకవర్గానికి వస్తున్న తరుణంలో గ్రామాల్లో ప్రచారం కనిపించలేదు. ఆమెకు జిల్లా సరిహద్దు పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఘన స్వాగతం పలకాల్సి ఉండగా ఆ ఏర్పాట్లు చేయలేకపోయారు. కనీసం కోదాడ క్రాస్ రోడ్డు లేదంటే వరంగల్ క్రాస్ రోడ్డు వద్దనైనా షర్మిళకు స్వాగతం పలికి, అక్కడ నుంచి కార్లతో, మోటర్ సైకిళ్లతో భారీ ప్రదర్శన చేస్తే అద్భుతంగా ఉండేంది. కానీ అలాంటి పని చేయకుండా తుస్ మని పించినట్లు అక్కడ పార్టీ కార్యక్రమానికి వచ్చిన ప్రజలు బహిరంగంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### ప్రచారం ఫుల్.. ఏర్పాట్లు నిల్

వైఎస్ షర్మిళ పర్యటన అంటే ప్రథమంగా గుర్తుకు వచ్చేది జన సమీకరణ.. ఎక్కడ పాదయాత్ర చేసిన అద్భుత ప్రచారంతో జనసమీకరణ చేస్తారు.. అభిమానంతో కొందరు.. పార్టీ శ్రేణులు కొందరు.. పైసలతో కొందరు కార్యక్రమానికి, బహిరంగ సభకు, పాదయాత్రకు జనం తరలివచ్చేవారు. కానీ శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన కార్యక్రమం ప్రచారం ఫుల్.. ఏర్పాట్లు నిల్ అన్న చందంగా మారింది.. వైఎస్ షర్మిళ నివాసం ఉండే భవన నిర్మాణం, ఎన్నికల క్యాంఫ్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ఎంత జన సమీకరణ ఉండాలి. బహిరంగ సభను ఎంత ప్రస్టేజీగా తీసుకోవాలి. కానీ జన సమీకరణ మాత్రం అంతంత మాత్రమే జరిగింది. నాయకులు వేసిన కుర్చిల్లో 60శాతం ఖాళీగానే ఉన్నాయి..దీంతో సభా ప్రాంగణం వెలవెల బోయింది.. ఒక వైపు ఎండ మండిపోతుంటే, మరో వైపు నాలుగు గంటల పాటు ఎండలో మగ్గిపోయారు. వచ్చిన పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కనీసం మంచినీళ్లు అందించే వారు లేకుండా పోయారు. టెంట్లు వేయకపోవడంతో ప్రజలందరు వచ్చిన వారు వచ్చినట్లే కొద్ది సేపు చూసి సభా వేదిక ప్రాంగణం నుంచి వెళ్లిపోయి చెట్లకింద చేరిన పరిస్థితి ఏర్పడింది. జర్నలిస్టులు కూడా ఎర్రటి ఎండలో మగ్గిపోయారు. జిల్లా ప్రతినిధులు కూడా ఎండలో మగ్గిపోయారు. కెమెరామెన్స్ చాలా ఇబ్బందులు పడ్డారు. జర్నలిస్టులకు మంచినీళ్లు కూడా అందించలేకపోయారు. అనంతరం మీడియా వరకు ఖమ్మం నగరంలోని ఓ పార్క్ లో విలేకర్లతో చిట్ చాట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, అక్కడ క్రమశిక్షణ కరువైంది. జర్నలిస్టులతో చిట్ చాట్ ప్రోగ్రాం కాస్త భోజన కార్యక్రమంగా మారింది.. చివరి చిట్ చాట్ కార్యక్రమం వాయిదపడింది.. ఎవరు తప్పు చేశారనేది కాకుండా చేసిన తప్పిదాలనే పదేపదే చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియని పరిస్థితి కానీ క్యాంఫ్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన జనం మాత్రం పార్టీ నాయకులపై మండిపడ్డారు.



# ఇక నుంచి 'ఇది నా అడ్డా..'



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నేను మీ బిడ్డను.. రాజన్న బిడ్డను.. మీ అందరి అభిమాన నాయకుడి బిడ్డను.. ఇక నుంచి ఇది నా అడ్డా... పాలేరు గడ్డా.. పాలేరు మట్టి మీద ఒట్టేసి చెబుతున్నా.. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు పాలేరు నుంచే నాంధి పలుకుతున్నాం.. ఈ రోజు చేసిన భూమి పూజ.. ప్రభుత్వ ఏర్పాటుకు చేసే పూజ.. మీ అందరి అశీస్సులు నన్ను ప్రభుత్వాన్ని అందిస్తాయి.. రాబోయేది రాజన్న రాజ్యమే.. మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి.. హక్కున చేర్చుకోండి.. అద్భుత విజయాన్ని అందించి అసెంబ్లీకి పంపిస్తే.. పాలేరు గడ్డ బిడ్డ ప్రభుత్వాన్ని నడిపించే నాయకురాలు కావాలి.. అందుకే మీ బిడ్డను ఆశీర్వదించండి.. అంటూ వైఎస్ షర్మిళ ఉద్వేగభరిత ప్రసంగంతో అదరగొట్టారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, కరుణగిరి సమీపంలో వైఎస్ షర్మిళ నివాస గ్రుహంతో పాటు క్యాంఫ్ కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, వైఎస్ షర్మిళ, వైఎస్ విజయమ్మ ప్రత్యేక ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లాకు వచ్చిన షర్మిళమ్మ, వైఎస్ విజయమ్మకు పాలేరు వద్ద పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఖమ్మంరూరల్ మండలం కరుణగిరి వద్దకు చేరుకున్న షర్మిళ, విజయమ్మలకు పార్టీ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నేరుగా పూజ కార్యక్రమానికి వచ్చిన షర్మిళ, విజయమ్మలు పూజలో పాల్గొన్నారు. అనంతరం సర్వమతప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షర్మిళ మాట్లాడుతూ వైఎస్ఆర్ పరిపాలన ఎంత అద్భుతంగా సాగిందో మీ అందరికి తెలుసని అన్నారు. వైఎస్ఆర్ పరిపాలన చేసింది కేవలం ఆరేళ్లు మాత్రమేనని, ఆ ఆరేళ్ల పరిపాలనలో ఎన్నో ప్రజాప్రయోజన పథకాలను, సామాన్యులకు కార్పోరేట్ వైద్యమందించే పథకాలను, ప్రతి పేదవా రికి పక్కా ఇండ్లను నిర్మించే ఇందిరమ్మఇళ్లను, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో అందరికి సమానమైన కార్పోరేట్ ఆసుపత్రుల్ల సమాన వైద్యసేవలను అందించే పతకాలను ప్రవేశపెట్టిన నాయకుడు స్వర్గీ య రాజశేఖర్ రెడ్డి. ప్రస్తుతం వైద్యం ప్రజలకు అందుబాటులో లేదని, కరోనా వస్తే లక్షల్లో ప్రజలు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిం చారు. ఆరోగ్యశ్రీ పథకానికి డబ్బులు ఇవ్వకపో వడంతో ఆసుపత్రుల్లో వైద్యులు సక్రమంగా వైద్యం అందించలేకపోతున్నారని ఆరోపించారు. పక్కా ఇండ్లు ఇస్తామన్న సీఎం కేసీఆర్ రాష్ట్రంలో, పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు నిర్మాణం చేసి ఇచ్చారో ప్రజలకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉంద న్నారు. స్వర్గీయ వైఎస్ఆర్ ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతుల అప్పులన్ని మాఫీ చేస్తే, 8ఏళ్లుగా ప్రచారం చేస్తున్న సీఎం కేసీఆర్ ఏ ఒక్క రైతుకైనా రుణమాఫీ చేశారా.? అని ప్రశ్నించారు. నిరుపేద పిల్లలు పై చదువులు చదువుకోలేకపోతున్నారని, ప్రతి ఒక్కరు పై చదువులు చదువుకోవాలనే ఆలోచనతో ఫీజ్ రియంబర్స్ మెంట్ పథకాన్ని ఏర్పాటు చేస్తే ఆ పథకం ద్వారా వేలాధి మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలను పొందేందుకు ప్రయత్నం చేస్తున్న పరిస్థితి వైఎస్ఆర్ కల్పించారని అన్నారు. మరీ గొప్పలు చెప్పే మాయల మారాఠి ప్రభుత్వం ఏ ఒక్క విద్యార్థికైనా ఫీజ్ రియంబర్స్ మెంట్ పెట్టారా..? అని ప్రశ్నించారు. ఎస్ఆర్ఎస్ పథకం ద్వారా పాలేరు నియోకజవర్గంలోని అన్ని గ్రామాలకు కాలువలు తవ్వించింది వైఎస్ఆర్ ప్రభుత్వం కాదా..? అని ప్రశ్నించారు. రూపాయ కిలో బియ్యంతో పాటు 9 రకాల సరుకులను వైఎస్ఆర్ ప్రభుత్వం ఇస్తే, ఒక్క బియ్యం తప్ప మరే సరుకులు రాకుండా చేసిన ప్రభుత్వం సీఎం కీసీఆర్ ప్రభుత్వమని విమ్మర్శించారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో స్వపరిపాలన రావాలంటే, రాజన్న రాజ్యం రావాల్సిందేనని అన్నారు. రాజన్న రాజ్యంలోనే నిరుపేదలకు లాభం చేకూరుతుందన్నారు. అందుకే అక్కల్లారా..? అన్నల్లారా..? అవ్వల్లారా,,ఎ తాతల్లారా..? మనబతుకులు మారాలంటే రాజన్న రాజ్యం రావాలి. మన జీవితాల్లో వెలుగు రావాలంటే రాజన్న రాజ్యం రావాలి. మన బిడ్డలకు చదువులు రావాలంటే, ఉద్యోగం పొందాలంటే రాజన్న రాజ్యం రావాలి. ఆ రాజన్న రాజ్యం రావడం కోసం, తెలంగాణలో రాజన్న రాజ్యాన్ని తీసుకొచ్చేందుకు ఖమ్మం జిల్లా కేంద్రంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పేరును ప్రకటించడం జరిగిందని అన్నారు. ఆనాడు చూపిన అభిమానం, నేటికి మర్చిపోలేనిది అని అన్నారు.

**ఇక నుంచి ఇది నా అడ్డా..**

పాలేరు నియోజకవర్గం నా కన్నతల్లిలాంటిది.. ఈ నేను మీ అందరి బిడ్డను.. చిన్నవాళ్లకు అక్కను, పెద్దవాళ్లకు చెల్లెను, బాబాయ్, పెదనాన్నలకు బిడ్డను.. అవ్వలు, తాతలకు మనమరాలున.. నేను మీ బిడ్డను.. ఇక నుంచి ఇది నా అడ్డా అంటూ వైఎస్ షర్మిళ గాంభీరంగా చెప్పారు. పాలేరు నియోజకవర్గ ప్రజలందరికి చెబుతున్నా.. పాలేరు మట్టి మీద ఒట్టేసి చెబుతున్నా..? రాజశేఖర్ రెడ్డి బిడ్డగా మాటిస్తున్నా..? ఇక నుంచి మీతోనే ఉంటా..? మీ కోసం కోట్లాడుతా.. రాజన్న రాజ్య స్థాపన కోసం విరామం లేకుండా పనిచేస్తా.. పేద ప్రజల ప్రభుత్వం రావాలంటే రాజన్న రాజ్యం రావాలి.. పేద ప్రజల బతుకులు మారాలంటే రాజన్న రాజ్యం రావాలంటే మీ పరిపాలన రావాలి అని అన్నారు. ఇక మీ బిడ్డని..అండగా ఉంటూ ఆశీర్వదించండి అంటూ ప్రజలను కోరారు. పాలేరు నియోజకవర్గం నుంచే ప్రభుత్వ పరిపాలనకు నాంధి పలికిందని, వైఎస్ఆర్ టీపీ ప్రభుత్వంలోకి వచ్చేందేకు నాంధి పలుకుతున్నామని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజా పరిపాలనను అందించడమే లక్ష్యంగా, ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని హామినిచ్చారు. ప్రజల కోసం పోరాటం చేస్తానని, ప్రజల కోసం నిత్యం శ్రమజీవినై పనిచేస్తానని హామినిచ్చారు. ప్రజలందరు అండగా ఉండాలని, హక్కున చేర్చుకోవాలని కోరారు.

**వైఎస్ఆర్ టీపీ అంటే సీఎం కేసీఆర్ భయమే**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అంటే సీఎం కేసీఆర్ భయమేనని వైఎస్ షర్మిళ ఆరోపించారు. భయముంది కాబట్టే వైఎస్ షర్మిళ పర్యటనను అడుగడుగున అడ్డుప డుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ మహిళలనైన నన్ను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నా రని ఆరోపించారు. పాదయాత్ర చేస్తూ ప్రజలను ఐక్యం చేసేందుకు నేను ప్రజాస్వామ్య బద్ధంగా పాదయాత్ర చేస్తుంటూ ఎక్కడ షర్మిళకు మంచిపేరు వస్తుందేమోనని అడుగడుగున పాదయాత్రను పోలీసుల ద్వారా అడ్డుకోవడం, ఇబ్బందులు పెట్టడం జరుగుతుందన్నారు. మహిళ, ఓ పార్టీకి అధ్యక్షురాలననే ఇంగిత జ్ఞానం లేకుండా కారులో ఉండగానే క్రేన్ తో పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం ఎక్కడైనా చూశారా..? సీఎం కేసీఆర్ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా..? అని ప్రశ్నించారు. ప్రజల్లో వైఎస్ఆర్ టీపీకి వచ్చే ఆదరణను చూసిన సీఎం కేసీఆర్ ఎక్కడ షర్మిళ ముందుపడుతుందేమోనని భయంతో పాదయాత్రకు అడ్డు పడుతున్నారని అన్నారు. అయితే న్యాయవ్యవస్థపై నమ్మకుమున్న మాకు పాదయాత్రపై కోర్టుకు వెళ్లి ప్రభుత్వంపై మొట్టికాయలు వేసిదని, పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని ఆదేశించిం దన్నారు. కేసులకు, జైళ్లకు, బెదిరింపులకు, అడ్డం కులకు రాజశేఖర్ రెడ్డి బిడ్డగా భయపడేది లేదని, ప్రజలు కూడా ఎవరు అధికార పార్టీ అడ్డుకునే ప్రయత్నాలకు, కేసులకు భయపడేది లేదన్నారు.

**నా బిడ్డ ఏం అన్యాయం చేసింది : విజయమ్మ**

వైఎస్ షర్మిళ తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తుంటే అడుగడుగున అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వం కార్యకర్తలను, నాయకులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని షర్మిళ ఆరోపించారు. లాఠీచార్జ్ చేశారు, అడ్డుకున్నారు, నెట్టేశారు, జైలుకు పంపించాలని బయపెడుతున్నారని అన్నారు. నా బిడ్డ ఏం పాపం చేసిందని ప్రభుత్వం అడుగడుగున అడ్డంకులు పడుతున్నారని అన్నారు. కేసులు, జైలు మాకు కొత్తేమి కాదని, ప్రజల కోసం ఎన్ని రోజులైన కేసులకు వెళ్తామని అన్నారు. కేసులు పెట్టించి జైళ్లకు పోయిన పార్టీలు ఇప్పుడు ఎక్కడున్నాయో ప్రజలందరికి తెలుసని అన్నారు. షర్మిళ కు కష్టపడి పనిచేసే తత్వం ఉంది. రాజశేఖర్ రెడ్డి రక్తంతో పుట్టిన బిడ్డ ఆమె.. మాట ఇవ్వడమే కానీ తప్పడం లేదని అన్నారు. షర్మిళను ప్రజలందరు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్ చార్జ్ పిట్టా రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గడిపల్లి కవిత, జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుదీర్, నాయకులు కెకెడి, క్రిష్ణమోహన్ తదితరులు హాజరైయ్యారు.













vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# యూనిటీ ఆఫ్ మాల "మహాసభ"



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 16 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెంమండల పరిధిలో శుక్రవారం ధమ్మాయి గూడెం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన యూనిటీ ఆఫ్ మాల మండల మహాసభ 100 మందితో నిర్వహించడం జరిగి నది ఈ సభకు తిరుమలాయపాలెం మండలంలోని ఉన్న వివిధ గ్రామాల,మాలలు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముందు దమ్మాయిగూడెం బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ నినాదాలు చేస్తూ ఫంక్షన్ హాల్ కి వెళ్లారు మహా సభకు, ముందు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, గుల గట్టు ఎల్లయ్య యూనిటీ ఆఫ్ మాల జెండాను ఎగరవేశారు అంబేద్కర్ చిత్రపటానికి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చిలక భత్తిని కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించి నారు కార్యక్రమాన్ని వివిధ గ్రామాల నుండి వచ్చిన, యూనిటీ ఆఫ్ మాల, ప్రతి నిధులు, ఒకొక్క రుగా, పూలు తో నివాళులు అర్పించినారు అనంతరం సభ, కార్యక్రమానికి, గుజ్జ రామకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించారు యూనిటీ ఆఫ్ మాల మండల అధ్యక్షుడు మాట్లాడుతూ యూనిటీ ఆఫ్ మాల అనే సంగం ఒక్కటే ఖమ్మం జిల్లాలో ఉన్నది, అన్ని సంఘాలు కలిసి యూనిటీ ఆఫ్ మాల గా ఉండాలనేది సంఘం ఉద్దేశం జిల్లా పెద్దలు అందరు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు యూనిటీ ఆఫ్ మాల మండల ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టాక అనేక కార్యక్రమాలు చేశాను అని రామకృష్ణ ప్రస్తావించారు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఏర్పాటు యొక్క ఉద్దేశం గురించి మాలల వేణుక బాటు, తనం గురించి ప్రస్తావించారు పాలేరు ఇంచార్జ్ కమటం లక్ష్మణ్ నియోజకవర్గం లో, ప్రతి మండలం నుండి, యూనిటీ ఆఫ్ మాల కార్యకర్తలని, కమిటీల ద్వారా సెలక్ట్ చేసుకొని, నియోజకవర్గస్థాయిలో కమిటీ వేస్తామని ప్రస్తావించారు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చిలకపత్తిని కనకయ్య మాట్లాడుతూ కొంతమంది మాల సంఘాల పేర్లు చెప్పుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు అలాంటి వారికి సంఘం దూరంగా ఉండాలని,చాలా నిజాయితీగా యూనిట్ ఆఫ్ మాల ఉండాలని ఏర్పాటు చేయడం జరిగింది కొలువులల్లో ఉన్నప్పుడు సంఘానికి ఏ లాంటి సేవ చేయలేకపోయామని అన్నారు ఇక నుండి జీవితాంతం మన సంఘానికి సేవ చేసుకోవడం కోసం నేను ఎల్లవేళల కృషి చేస్తూ ఉంటాం అన్నాడు ఈ సభలో, సంకి దేవసుందర్, కామల్ల. వీరయ్య, %జష్ట్ర%, సురేష్. యూనిటీ ఆఫ్ మాల మహిళ జిల్లా అధ్యక్షురాలు బందెల నాగలక్ష్మి, గుదిగొండ ఉప్పలమ్మ రిటైర్డ్ యింప్లాయ్ ముగింపు ప్రసంగం రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లయ్య మాలంతా ఐక్యంగా యూనిటీ ఆఫ్ మాలలో సభ్యత్వం తీసుకొని ఐక్యంగా ఉంటేనే రాబోయే రోజుల్లో మన జాతికి సరైన ఫలాలు సాధించుకుంటామని ఆయన పేర్కొన్నారు తిరుమలాయపాలెం మండల కమిటీని వేసి ప్రమాణ స్వీకారం చేయించారు మండల కమిటీలోని గుజ్జ రామకృష్ణ మండల అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షులు గుడిశాల వీరయ్య మహమ్మదాపురం ఉపాధ్యక్షులు మేట్టు శ్రీను సుబ్లేడు గ్రామం కార్యదర్శి, దేవ సుందర్ రఘునాథపాలెం సహాయక కార్యదర్శి, దామల ఉపేందర్ బీరోలు కోశాధికారి, చిలకపత్తిని కళ్యాణ్ బాబు మేడపల్లి సభ్యులు, ఎల్లమెల్ల శ్రీరాములు రఘునాథపాలెం గుజ్జా వెంకటేశ్వర్లు గండ మల్ల అక్షయ్ కుమార్ సుబ్లేడు గా నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలోని పల్లి ఉపేందర్ చిట్టి మల్ల బద్రి ఆనపర్తి వెంకటేష్ గుజ్జ మునేందర్ సిహెచ్ సురేష్ జి వెంకన్న పల్లి ఉపేందర్ వివిధ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ" కార్యాలయానికి భారీగా తరలిన పార్టీ శ్రేణులు

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 16 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండలం గ్రామాల నుండి ఖమ్మం బైపాస్ రోడ్డు కరుణగిరి సమీపంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి భూమి పూజకి విచ్చేసినటువంటి తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభకు వందలాదిమంది మోటార్ సైకిల్, ఆటోలతో, డీసీఎం లతో భారీ సమీకరణగా తరలి వెళ్లారు తిరుమలాయపాలెం మండలానికి మారుమూల ప్రాంతమైన పడమటి తండా గిరిజన తండాల నుండి 300 వందల మందిని తిరుమలాయపాలెం ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు భాను సీతారాం నాయక్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, ఆధ్వర్యంలో 76 గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను గత నాలుగు రోజుల నుండి మండలంలో పార్టీ శ్రేణులను అమృతం చేస్తూ శుక్రవారం ఖమ్మంలోని బైపాస్ రోడ్ లో కరుణగిరి సమీపంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయానికి భూమి పూజ సందర్భంగా నుండి వేలాది మంది కార్యకర్తలు తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు వాలు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అన్నబోతుల కృష్ణ రావు, జగన్నాథరెడ్డి, యువజన విభాగం మండల కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, ఎస్టీ సెల్ మండల కమిటీ అధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్, పాతర్లపాడు ఎంపిటిసి చీకటి రేణుక, పడమటి తండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మూడు రాములు, ఆలేటి రాములు, లకుపతినాయక్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు

# సివిల్ సప్లై హమాలీల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

## ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.




**మణుగూరు డిసెంబర్ 16( విజయం న్యూస్)**

సివిల్ సప్లై హమాలీల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి. డిమాండ్ చేశారు. శుక్రవారం అశ్వాపురంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు వేతనాలు పెంచాలని. ఈ సంవత్సరం ఆగస్టులో ఒప్పందం జరిగినప్పటికీ, అది 2022 జనవరి నుండి అమలు కావలసి ఉన్నప్పటికీ నేటికీ అమలు చేయకపోవడం దారుణం అన్నారు. అనేకసార్లు సివిల్ సప్లై కమిషనర్ ని కలిసి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందిఅన్నారు.బకాయిలు మరియు కొత్త వేతనం అమలుకు సంబంధించిన జీవోను నేటికీ విడుదల చేయకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయము అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు, పిఆర్సి ప్రకారము 30% ఫిట్మెంట్ అమలు చేసింది .కానీ రోజు శ్రమ చేసే హమాలీ, మూట మోసి గ్రామ, గ్రామాలకు ఆహార ధాన్యాలను సప్లై చేస్తున్న ఈ శ్రమజీవులకు పెంచాల్సిన వేతనాలను ఎందుకు పెంచడం లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేసి పాత బకాయిలతో సహా కొత్త వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.. సీపీఎం పార్టీ పిలుపు




**వి.యం.బంజర డిసెంబర్17 (విజయం న్యూస్)**

వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్ వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఎం, ఆధ్వర్యంలో బహిరంగసభ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్రావు, వ్యవసాయ సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు లు సంయుక్తంగా మాట్లాడుతూ..ఈ నెల 29న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని,ఈ సభకు ముఖ్య అతిథిగా కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి కామ్రేడ్ విజయన్ వస్తున్నారని,రాష్ట్రవ్యాప్తంగా100 0 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరవుతు న్నారని,రెండురెక్కల ఆస్తిగా చెమట చుక్కలే పెట్టుబడిగా,గొడ్డు చాకిరి చేసి,మొత్తం సమా జానికి తిండినీ అందిస్తున్న శ్రామిక వర్గం వ్యవసాయ కార్మికులు రోజురోజుకు భారత దేశంలో ఉన్నవారు,లేనివారు,అనే రెండు భాగాలుగా ప్రభుత్వాలు ప్రజలను చీల్చినారు అని అన్నారు,ఉన్నవారు మరింత ఉన్నవారి గా,లేనివారు మరింత లేని వారుగా మారుతు న్నారని,ఆకలి దరిద్రం,నిరుద్యోగం పెరిగి పేద లు మరింత పేదలుగా నిరుద్యోగం,తీవ్రమవు తుందని ప్రభుత్వాలను విమర్శించారు.ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పేదలకు అందేలా ఈ రాష్ట్ర మహాసభల్లో ఒక తీర్మానం పెడతామన్నారు.పోరాటాలు చేయ నిదే సమస్యలు పరిష్కారం కావని రానున్న కాలంలో ప్రజా సమస్యల పైన పోరాటాలు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో సిఐటి యు కోకన్వీనర్ బెజవాడ సాయిశేషు,మిద్దె స్వామి,ఎం.చెన్నారావు,రాముల నాయక్, మరీదు రుక్మానందరావు,తదితరులు పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తాం

## – అధికారులకు సూచించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి(సత్తుపల్లి), డిసెంబర్ 16(విజయంన్యూస్):** ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో 47 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు తన నియోజకవర్గం పరిధిలో ఉన్న నిబద్ధత గల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. తాళ్ళపెంటలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మండాలపాడు గ్రామంలో 87 మంది రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఇప్పుడు 47 మందికి పాస్పుస్తకాలను ఇవ్వడం జరిగిందని, మిగిలిన వారికి కూడా రెండు, మూడు రోజుల్లో ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఉన్న రెవెన్యూ సమస్యలకు సంబంధించి శాసనసభ్యులు నా దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో ప్రత్యేకంగా వాటిపై దృష్టి సారించి ధరణి ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులను సమన్వయం చేసుకుంటూ వివాదాస్పద భూములలో జాయింట్ సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించడం జరిగిందని, ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు ధరణి ద్వారా పరిష్కారం అవుతున్నాయని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా భూ సమస్యలపై దృష్టి సారించి అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తుందని తెలిపారు. రెవిన్య సమస్యలను ధరణి సమస్యలుగా అపోహ పడవద్దని, ధరణిలో అన్ని సమస్యలకుపరిష్కారం చూపించడం జరిగిందని, మండాలపాడు గ్రామంలో 301 సర్వేనెం. లో 668 ఎకరాల్లో అటవీ శాఖకురైతులకు మధ్య ఇబ్బందికరమైన సమస్యలుండేదని దీనివల్ల రైతులకు రైతబంధు రాక, వ్యవసాయం చేస్తున్న రైతులకు సమస్యలుండేవని వీటిని పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ గారు బృంధంతో పరిష్కారం చేసుకోవడం జరిగిందని 668 ఎకరాల్లో రెవెన్యూ, పారెస్ట్ భూమిపై కొంత సందిగ్ధతను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, రెవిన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ, ఎమ్.పి.పి. అలేఖ్య, జడ్.పి.టి.సి. మోహన్ రావు, ఎంపిటిసి నిర్మల భారతి, తహసీల్దార్ రమాదేవి, మండలం అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, సర్పంచ్ మంగమ్మ, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఎస్ ఎమ్ సి చైర్మన్ నాగేశ్వరావు స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# పిల్లలో కుర్చోని మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

## –అవ్వాకైయిన విద్యార్థులు





**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**

పెనుబల్లి మండలం పర్యటనలో మండాలపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రంను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం తనిఖీ చేశారు. అంగన్ వాడీలో ఎంతమింది పిల్లలు ఉన్నది హాజరు శాతం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఏ ఏ తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడగడం, సమాదానాలు చెప్పించడం ద్వారా పరిశీలించారు. సరళ పదాలు చదవడం, కూడికలు చేయడంలో ప్రగతిని పరిశీలించారు. పదాలు ఎలా చదువుతుంది, కూడికలు ఏ విధంగా చేస్తుంది విద్యార్థులతో చెప్పించారు. పాఠశాలలో మన ఊరు – మన కార్యక్రమంలో భాగంగా 15.90 లక్షలుతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించి పనుల పురోగతని తెలుసుకున్నారు. అనంతరం ప్రైమారీ స్కూల్ విధ్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ పర్యటనలో కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, ఎస్.ఎం.సి. నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ తణికమల్ల మంగమ్మ, ఇ.ఇ పంచాయితీరాజ్ చంద్రమౌళీ, తహశీల్దారు రమాదేవి తదితరులు ఉన్నారు

# మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఖమ్మం నగర మేయర్...





**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**

ఖమ్మం నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో ఖమ్మం నగరం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్ %ఁ% నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆధునాతనంగా నిర్మించనున్నారు. ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీలో రూ.4.50కోట్లతో నిర్మించ తలపెట్టిన సమీకృత వెజ్ %ఁ% నాన్–వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను శుక్రవారం మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. 2.01 ఎకరాల్లో నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ లో136 –వెజ్ స్టాల్స్,ఫ్రూట్ స్టాల్స్, 36 నాన్–వెజ్ స్టాల్స్ మొత్తం–172 స్టాల్స్ తో అత్యాధునిక సౌకర్యాలతో అన్ని ఒకే చోట ప్రజలకు కావలసినవి అందుబాటులో ఉంటాయని మేయర్ వివరించారు. మార్కెట్ కు వచ్చే వారికి, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వైపులా రోడ్డు ఉండేలా పనులు చెప్పటలని, వీలైనంత త్వరగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారితోపాటు డి ఇ స్వరూపారాణి,ఏ ఇ నవ్య జ్యోతి, మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవికిరణ్,ఉత్సవాయి రవి, తదితరులు ఉన్నారు.

# పార్టీ కార్యాచరణపై సీఎం కేసీఆర్ చర్చ



**ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 16 :** న్యూఢిల్లీలోని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం మధ్యాహ్నం సందర్శించారు. ఆఫీస్ లోని తన ఛాంబర్ లో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు, పలు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు , ప్రముఖులతో పార్టీ కార్యాచరణపై చర్చించారు. అనంతరం కార్యాలయ మొదటి, రెండో అంతస్థుల్లో, ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్ ను, పలువురికి కేటాయించిన చాంబర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం తనను కలిసేందుకు అక్కడికి చేరుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులకు అభివాదం చేస్తూ, పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు జై భారత్ ... జై కేసీఆర్ ... జై బి.ఆర్.ఎస్ ... అంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ పార్టీ నేతలు కె. కేశవరావు, నామ నాగేశ్వరరావుతో పాటు పలువురు ఎంపీ లు, తదితరులు పాల్గొన్నారు .

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ప్రారంభం



**అశ్వాపురం, డిసెంబర్ 16, (విజయం న్యూస్)**
మండలంలోని మిట్టగుడెం గ్రామ పంచాయతీ గోపాలపురం గ్రామంలో శుక్రవారం ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ గుమ్మడి అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పర్శిక రాజమ్మ ప్రారంభించారు. అనంతరం 145 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఆయుర్వేద మందుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించటం జరిగింది. ఈకార్యక్రమంలో మిట్టగూడెం గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ , ఫార్మాసిస్ట్ రాధిక, ఆశ కార్యకర్త తిరుపతమ్మ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలంటూ జెడ్పీ చైర్మన్ కు వినతి.....



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16( విజయం న్యూస్):-**
గత రెండున్నర సంవత్సరాలు గా ములుగు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్,(ఫార్మసీస్ట్) స్టాఫ్ నర్సులు గా తక్కువ వేతనం నెలకు 12 వేల తో కలెక్టర్ ఫండ్ లో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పంచాలంటూ శుక్రవారం ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద్భంగా వాళ్ళు మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని ప్రజలకు సేవలు అందించిన సిబ్బందిని ప్రభుత్వం కాంట్రాక్ట్ బేసిక్ లో తీసుకోని తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీధర్, శిల్ప, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యానవల్ జోనల్ క్రీడాపోటీలను ప్రారంభించిన సుడా చైర్మన్



**(ఖమ్మంనగరం-విజయంన్యూస్)**
శ్రీ చైతన్య స్కూల్ టెక్నో కరికులం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు ఏర్పాటుచేసిన యానివల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ 2022 - 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, విశిష్ట అతిథులుగా ఖమ్మం ట్రాఫిక్ సీఐ అంజలి, రిటైర్డ్ ఏసీపీ బాలకృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు..అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పరేడ్ ను వీక్షించి పిల్లలందరికీ అభినందనలు తెలియజేసి తదుపరి ఆట పోటీ కార్యక్రమాలను ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధిపతి శ్రీధర్ మరియు డైరెక్టర్లు, మేనేజ్మెంట్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు..

# సత్తుపల్లిలో భూ సమస్యను పరిష్కరించాం

### - ఎన్నో ఏళ్ల సమస్యను పరిష్కరించుకోవడం సంతోషంగా ఉంది
### - సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్







**ఖమ్మంప్రతినిధి(సత్తుపల్లి)-విజయంన్యూస్**
సత్తుపల్లి నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా ఉన్న అతి పెద్ద భూ సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో 11782.00 కుంటల భూమికి గాను 4579.31 కుంటల భూమికి 2119 మంది రైతులకు పాస్ పుస్తకాలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి గంగారం గ్రామంలోని రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంకు సంబంధించి సర్వేనెం. 133, 878-938 వరకు ఒక సంవత్సరంలో 72 వేల సర్వేనెంబర్లకు ఎన్.ఓ.సి ఇవ్వడం జరిగిందన్నారు. సర్వేనెం. 133లో 12 వందల మంది రైతులకు ఎన్. ఓసి ఇవ్వడం జరిగిందని, దరఖాస్తు చేయని వారికి సైతం అన్లాక్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇది కేవలం ధరణి పోర్టల్ వల్లే సాధ్యమయ్యిందని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కారానికి సత్తుపల్లి శాసనసభ్యులు తనదృష్టికి తేవడం జరిగిందని అనేక మార్లు ప్రస్తావించి పరిష్కార స్వభావానికి కృషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానన్నారు. అనంతరం కలెక్టర్ బండి శోభనాచలం జూనియర్ కాలేజ్ లో ఎన్నో ఏళ్లగా శిథిలావస్థకు చేరిన తరగతి గదుల రేకుల షెడ్డులను స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి పరిశీలించారు. వాటి స్థానంలో విద్యార్థులకు సరిపడే విధంగా కొత్త బిల్డింగులు నిర్మాణాలకు ప్రాతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. పట్టణంలోని వీఆర్వోల గెస్ట్ హౌస్ స్థానంలో నూతనంగా గ్రంథాలయాన్ని నిర్మించేందుకు ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు రీడింగ్ రూమ్, సెమినార్ హాల్ అన్ని హంగులతో నిర్మాణం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని ఆర్. అండ్. బి అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం సత్తుపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బేతుపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలల్లో రూ.74 లక్షలతో చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమం పనులను పరిశీలించి వేగవంతం చేయాలని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి..పట్టణంలో జిల్లా కలెక్టర్ పర్యటించి నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, ప్రతిరోజు పనుల పురోగతిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలోని నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ గృహసముదాయాలను పరిశీలించి ముగింపు వలను త్వరగా పూర్తి చేయాలని కరెంట్, పబ్లిక్ అండ్ హెల్త్,మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ఎన్. మాధసూదన్, రెవిన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు సర్వే ల్యాండ్ రికార్డు ఎ.డి.బి. శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ సుజాత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, అర్. అండ్. బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమలత, తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల ఎడ్యుకేషన్ అధికారి రాములు, మండల ప్రత్యేక అధికారి ధనరాజ్, ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ప్రసాద్, రాజేశ్వరరావు, ఎమ్.పి.పి. హైమావతి, డాక్టర్ లు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, శివకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# కొమరం భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం.. ప్రధాన కార్యదర్శి ఆలం నగేష్....

## కొమరం భీమ్ యువజన సంఘం అధ్వర్యంలో అత్యవసర సమావేశం... ప్రధాన కార్యదర్శి ఆలం నగేష్...



**కన్నాయిగుడెం డిసెంబర్ 16 (విజయం న్యూస్):-**
ములుగు జిల్లా , కన్నయిగుడేం మండలం , ఐలపూర్ గ్రామంలో కొమురం భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన యూత్ ప్రధాన కార్యదర్శి ఆలం నగేష్ మాట్లాడుతూ. షడ్యూల్డ్ తీగల గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకి పీబ్రవరి మాసం మగశుద్ధ పౌర్ణమి ని పూరష్కరించుకొని 4రోజులు పాటు జరిగే శ్రీ సమ్మక్క, సారాలమ్మ, నాగులమ్మాలా జాతరను పూజారులు మల్లెల వంశీయులు ఐదోవ గట్టు బండాని గోత్రం, వారు మరియు వడ్డెలు కుర్సం బాంశీయులు మూడోవా గట్టు కాకేటి పూజారి గోతం వారు ఈ జాతరను నిర్వహిస్తారు....ఈ యొక్క జాతరకు తెలంగాణ, ఛత్తీస్గఢ్ మహారాష్ట్ర మధ్యప్రదేష్, ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ల నుండి మూడు లక్షల మంది భక్తులు వస్తున్నారు.. కానీ మా గ్రామానికి రావాలంటే సరైన రోడ్ల సౌకర్యాలు లేకపోవటం వల్ల చేలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మరి జాతర ప్రాంగణంలో విద్యుత్ సౌకర్యం మరియు నీళ్ల వసతి సౌకర్యం పలు సౌకరలు లేకపోవటం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆదివా సుల ఆరాధ్య దైవం శ్రీ సమ్మక్క , సారలమ్మ, నాగులమ్మాలది పుట్టు బయకపేట, మెట్టు మేడారం, అయినా అసలు ఐలాపూర్ నిజానికి అద్భుతంగా అద్దం ముందు నిల్చొని మాట్లాడినట్లు మాట్లాడే దేవతలు ఐలాపూర్ నడి ఒడ్డునా ఉంది అడిగిన ప్రతి ఒక్కరికి కుల మతాలు అనే బేధం లేకుండా వరాల జల్లు లు కురిపిస్తున్నా శ్రీ సమ్మక్క దేవతలు అలాంటి దేవతల జాతర ఈ సంవత్సరము అనగా తేదీ :-01/02/2023 నుండి తేదీ :-04/02/2023 వరకు ఆదివాసుల ఆచార సాంప్రదాయాలు సంస్కృతి ప్రకారం మాగా శుద్ధి పౌర్ణమి రోజునా నిర్వహించే శ్రీ సమ్మకం సారాలమ్మ, నాగులమ్మల జాతరకు ఈ యాడాది సుమారు నాలుగు లక్షలకు పై చిలుకు భక్తులు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి కానీ వచ్చే భక్తులకు సకల సౌకర్యాసలు అందించలేక పోతున్నారు.....సమగ్ర గిరిజన అభిరుద్ది సమస్త ఏటూరు నాగారం ఆమడ దూరంలో ఉన్నా కనువిప్పు చెయ్యకపోవటం బాధాకారం ఇప్పటికైనా ఐ టి డీ ఎ ఏటూరునాగారం పి ఓ,గారు మరియు మలుగు జిల్లా కలెక్టర్ గారు చొర్వ తీసుకొని జాతరకు వచ్చే భక్తులందరికి ఎలాంటి ఇబందులు పడకుండా సౌకర్యాలు ఏర్పాట్లు చెయ్యాలి .. ముక్యంగా :-??ఐలాపూర్ శ్రీ సమ్మక్క, సారలమ్మా, నాగులమ్మా గుడి పరిధిలో 400 వందల పీట్ల లోతు మంచి నీళ్ల బోరు వెయ్యాలి..ఐలాపూర్ శ్రీ సమ్మక్క జాతర పరిధిలో స్త్రీలకు పురుషులకు వేరువేరు స్నానఘట్టాలు ఏర్పాటు చెయ్యలి...గ్రామం చివారు నుండి గుడి వరకు ఉన్నా 15 వందల ఒంటి తీగ విద్యుత్ లైన్ ని తొలగించి మూడు తీగల విద్యుత్ లైన్ వెయ్యాలి..గ్రామం నుండి గుడుల వరకు ఉన్న 15వందల మీ,,, మట్టి రోడ్డు ను మర్మత్ చెయ్యాలి..ఐలాపూర్ గ్రామం నుండి కొండాయి గ్రామం వరకు ఉన్నా 10 కి మీ మట్టి రోడ్డును మార్మతులు చెయ్యాలి ..సర్వాయి గ్రామం నుండి ఐలాపూర్ గ్రామం వరకు శ్రీ సారాలమ్మ ఆరాధ్య దైవం ను తీసుకొచ్చే 12 కి,, మీ,,ఎడ్లబండ్ల దారిని మార్మత్ లు చెయ్యాలి..ఐలాపూర్ గ్రామం నుండి రెడ్డిపల్లి గ్రామం వరకు 6కి,, మీ,, ఎడ్లబండ్ల దారిని మార్మత్తు చెయ్యాలి.. ఐలాపూర్ గ్రామం నుండి కాల్వపల్లి వరకు 18 కో,, మీ,, ఎడ్ల బండ్ల దారిని మార్మతులు చెయ్యాలి , చేపించాలని ప్రభుత్వన్ని, ప్రభుత్వ అధికారులను కోరుతున్నాము..
నోట్ :-మా గ్రామంలో జరిగే జాతరకు మరియు మా గ్రామం అభిరుద్ది సహకరించని యడల వచ్చే ఎన్నికలను బహిస్కరిస్తామని డిమాండ్ చేస్తున్నాం.ఈ సమావేశంలో శ్రీ సమ్మకం పూజారి మల్లెల మధు, మల్లెల రవి, పీరీల సురేష్, మల్లెల బాలయ్యా, కుర్సం చొక్కారావు, గుమ్మడి రామచంద్రయ్య, కోడె సుధాకర్ కులపెద్దలు, పటేల్ మల్లెల నాగయ్య , లక్ష్మయ్య భాస్కర్, తిరుపతి , మల్లేష్ గ్రామస్తులు , పాల్గొన్నారు....

# టీఎస్ యుటిఎఫ్ తాడ్వాయి మండల కమిటీ ఎన్నిక..

**తాడ్వాయి డిసెంబర్ 16 (విజయం న్యూస్):-**
జెడ్ పి హెచ్ ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ తాడ్వాయి మండల శాఖను ఎన్నుకున్నారు. ఈ యొక్క ఎన్నికకు ఎలక్షన్ అధికారిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండల కమిటీ అధ్యక్షులు గా సుతారి .పాపారావు ఉపాధ్యక్షులుగా బి పాని కుమార్ మహిళా ఉపాధ్యక్షులుగా సి ఎచ్ మంజుల మండల ప్రధాన కార్యదర్శిగా అల్లెం. భాస్కర్ మండల కార్యవర్గ సభ్యులుగా సుతారి .రమేష్ చేల. కృష్ణ కె శేషయ్య బి అఖిల్ సిహెచ్ శిరీష యు .రామారావు ఎం .సరూప సిహెచ్ రాణి వై హనుమంతు.అకాడమిక్ సేల్ ఆర్ కేశవరావు బుచ్చయ్య మీడియా కన్వీనర్ గా ఇరుప నాగేశ్వరరావును ఎన్నిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సురేందర్ సందీప్ నరేష్ బుచ్చయ్య రవికుమార్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.ఈ ఎన్నికకు హాజరైన ఎన్నికల అధికారి గొప్ప సమారావు గారు మాట్లాడడం జరిగినది1) 317 జీవో ద్వారా




బదిలీ అయి నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అంతర్జిల్లా బదిలీల ద్వారా వారు కోరుకున్న ప్రాంతానికి స్థానికత ఆధారంగా పంపించాలని డిమాండ్ చేయడం. జరిగినది అదేవిధంగా 2)సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగినది 3ఉద్యోగ ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టాలని అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని ఈ సభాముఖంగా డిమాండ్ చేయడం జరిగినది .4)కేజీబీవీ సిబ్బందికి పనికి తగిన సమాన వేతనం చెల్లించాలని వారికి అర్హత కలిగిన అన్ని సెలవులను మంజూరు చేయాలని కోరడం జరిగినది5) అన్ని యాజమాన్యాల పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు ఒకే విధంగా అమలు చేయాలని కోరడం జరిగింది 6)నూతన జాతీయ విద్యా పాలసీలో 2020 లో అవసరమైన సవరణలు చేయాలని కోరడం జరిగింది 7)ప్రధానంగా పాఠశాలల్లో స్కావెంజెళ్లను నియమించాలని డిమాండ్ చేయడం జరిగినది 8)ఉద్యోగులకు ఇచ్చినటువంటి హెల్త్ కార్డ్స్ అన్ని ఆస్పిటల్లలో చెల్లుబాటు అయ్యే విధంగా అమలు చేసి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేయడం జరిగినది.

# కల్లూరు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మాన కార్యక్రమం



**కల్లూరు డిసెంబర్16 (విజయం న్యూస్)**
సిరిసిల్లలో జరిగిన రాష్ట్రస్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ లో సిల్వర్ మెడల్ సాధించిన కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు షణ్ముఖ నాయుడు, యోక్షిత్ నాయుడు,ఉపేందర్ లను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించి,అభినందన తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షు లు చలువాది నగేష్,కార్యదర్శి దారా సురేష్, కోశాధికారి గంగుల నారాయణరావుయాదవ్ ఇందోజు రమేష్,పోపూరి గాంధీ,ప్రధానోపా ధ్యాయులు జి.మాధవరావు,గైడ్ రవిరాజ్, రామానుజచార్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన తాడువాయి నూతన మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య.....

## ప్రజలతో మరియు పార్టీశ్రేనులతో మంచి సంబంధబాంధవ్యాలు ఏర్పరుచుకో వాలని సూచించిన జెడ్పీ చైర్మన్...



**తాడ్వాయి డిసెంబర్ 16 (విజయం న్యూస్):-**
ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ ,జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ను కలిసిన తాడువాయి మండల నూతన బి ఆర్ ఎస్ అధ్యక్షులుగా దండుగుల మల్లయ్య మర్యాదగా కలిసి,శాలువాతో సత్క రించి నా మీద నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ మేరకు జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులను,ప్రజలను కలుపుకొని పోవాలని, బిఆర్ఎస్ పార్టీ క్షేత్ర స్థాయిలో పటిష్టతకు కృషి చేయాలని సూచించారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ స్ నాయకులు ప్రజా ప్రతినిధులు మండల అధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

## - నూతన వధూవరులకు ఆశీర్వాదం - పలు బాధిత కుటుంబాలకు పరామర్శ



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
ఖమ్మం: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంజిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లోని పలు మండలాలను సందర్శించారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం, ఖానాపురం, రమణగుట్ట, ఎస్.ఆర్. గార్డెన్స్, జి.ఎం.ఆర్ గార్డెన్స్, మామిళ్లగూడెంలో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరైయ్యారు. బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో జరిగిన వివాహా వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బోనకల్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు, రాజులదేవరపాడు గ్రామాల్లో జరిగిన వివాహా వేడుకల్లో, మధిర మండలంలోని మర్లపాడు, ఇల్లూరు గ్రామాల్లో జరిగిన వివాహా వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను దీవించి, పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# “పంచముఖ పోరులో పాలేరు అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న ప్రజలు”

## - లోడిగ వెంకన్నయాదావ్- సామాజిక వేత్త. పాలేరు.

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పాలేరు నియోకవర్గం చరిత్ర కు పెట్టింది పేరు.అక్షర అభ్యాసం లేని పొట్టపెంజర హుస్సేనయ్య వద్ద నుండి నేటి వరకు ఊహకు అందని అభ్యర్థుల ఎంపిక కు నిలయంగా మారింది పాలేరు.! జిల్లా కు స్వాగత సుమాంజలితో పాలేరు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ముఖద్వారం కావటం కారణంగా అనేక మంది పాలేరు పొలిమరలో అడుగు పెట్టండం వలన పాలేరు కు ప్రాదాన్యత సంతరించుకుంది.! కారణాలు ఏమైనప్పటికీ రాజకీయ భవిష్యత్ కు అదృష్ట అడ్డాగా పాలేరు మారిపోయింది.! ఇక్కడి నుండి పోటీ చేసిన ప్రతీఒక్కరిది ఇదేచరిత్ర. దీని కారణంగా పాలేరు నియోజకవర్గం రాజకీయ చైతన్యానికి మారుపేరుగా నిలిచింది. దీనిలో భాగంగానే ఇప్పుడు పాలేరు ఒక హాట్ టాపిక్ గా మారింది.! స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందరెడ్డికి తోడు ఈ సారి నూతనంగా అదృష్టాన్ని పరీక్షించు కోటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కూతురు షర్మిల తన తొలి అడుగు పాలేరు నుండి పోటీచేయటానికి రంగం సిద్దం చేసుకొంటుంది. టీఆరెస్ పార్టీ వామపక్షాల కలయికతో మునుగోడు ఎన్నికల బరిలో నిలిచి ఉభయ కమ్యూనిస్టులు మా వెంటే ఉంటారు అని కేసీఆర్ బహిరంగ ప్రకటన తో సిపిఎం కు మరల పాలేరులో చిగురులు మొలకెత్తి పొత్తు లో భాగంగా పాలేరులో మేము పోటీ చేస్తాము అని శ్రీ తమ్మినేని వీరభద్రం గారు సభలు సమావేశాలు పెట్టి చెపుతున్నారు. చివరి వరకు ఎవరు పోటీ చేస్తారో తెలియని విచిత్ర పరిస్థితి కాంగ్రెస్ పార్టీది అయినప్పటికీ ప్రజలతో మమేకం అయి గ్రామాల్లో కార్యకర్తలకు భరోసాను నింపుతూ కాంగ్రెసు పార్టీ నుండి నేను పోటీకి సిద్దం అంటు శ్రీరాయల నాగేశ్వరరావు గారు కాలికి బలపంకట్టుకు తిరుగుతున్నారు. పాలేరు చరిత్ర ను అభివృద్ధి పేరుతో తాగునీరు-సాగునీరుభక్త రామదాసు, మిషన్ భగీరథ తో శాశ్వత పరిష్కారంచూపి , సూర్యాపేట నుండి ఖమ్మం హైవే కి నాంది పలికి విశాలమైన రహదారులతో దశదిశలా పాలేరు చరిత్రకు నాంది పలికిన నేను పాలేరు ప్రజల గుండెల్లో నేను ఉన్నాను అని తుమ్మల భరోసా తో ఉన్నారు. నా రాజకీయ జీవితం పాలేరు ప్రజల తో మమేకమై చివరకు వారితోనే నా రాజకీయ జీవితం పెనవేసుకు పోతాను అంటున్న అభివృద్ధి ప్రధాత శ్రీ తుమ్మల. నాగేశ్వరరావు గారు నేను పాలేరునుండి పోటీచేయటం ఖాయం అని బహిరంగంగా చెపుతున్నారు. రాజకీయ కుట్రలతో కొన్ని శక్తులు నన్ను ఓడించినా ప్రజల మనస్సులో నేను ఉన్నానుఅని వారి ఆకాంక్ష మేరకు నేను తిరిగి పోటీ చేస్తాను అని అంటున్నారు. కేసీఆర్ ని బలంగా నేను నమ్ముకొన్నాను నాకు అన్యాయం చేయరు అనే బరోసాతోనే నేను మీకు చెపుతున్నాను అని తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రతిచోటా అంటున్నారు. ఇదే క్రమంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా పాలేరు ప్రజల ఆకాంక్ష కు చివరకు నేను స్వతంత్ర అభ్యర్థిగా నైనా పోటీ చేస్తాను కాని పాలేరు ప్రజలకు దూరంగా ఉండలేను అంటున్నారు. ఎందుకంటే సీతారామి ప్రాజెక్టు నాజీవిత లక్ష్యం, అది నాకల దీన్ని పూర్తి చేసి పాలేరు ప్రజల పాదాలు కడిగి నా రాజకీయ జీవితం ముంగించుకొంటా అని ఆత్మీయ సన్నిహితులతో చెపుతున్నారు. ఈ కారణంగా పాలేరులో పోటీ చేయటం ఖాయంగా కనిపిస్తుంది. బి.యస్ .పి పార్టీ రాష్ట్ర అద్యక్షుడు ప్రవీణ్ కుమార్ నూతన ఉత్తేజం తో దళితబహుజనులను ఏకంచేసి యాదవుల మద్దత్తుతో తన అదృష్టాన్ని పరిక్షించుకొనుటకు సిద్దమౌతున్న రియలెస్టేట్ విజేత హరితా డౌవలపర్ అధినేత అలిక. వెంకటేశ్వర్లు రంగంలో దిగుతున్నారు. వీరికితోడు బిజెపి రాజకీయ అదునుతో కాచుకు కూసుంది. రాజకీయ పరిణామాలు తారుమారు అయితే ఇండిపెండెంట్ అభ్యర్థి కాకుండా బలమైన అభ్యర్థిని బుట్టలో వేసుకొని గెలుపు లక్ష్యంగా పావులు కదుపుతొంది. బిజెపి తోడు మరికొంత మంది రంగంలో ఉండే అవకాశం ఉన్నా ప్రముఖంగా ఈ ఆరు పార్టీ లు ఐదుగురు అభ్యర్థులు బలమైన నిర్ణయముతో ఉండటంతో పాలేరు పంచముఖ పోరులో నిలవబోతున్నారు అనేది సుస్పష్టంగా కనిపిస్తుంది.! రాజకీయ అదృష్టం అనూహ్య పరిణామాలతో అందిపుచ్చుకున్న శ్రీ కందాల ఉపేందరెడ్డి గారు తన రాజకీయ భౌషత్ ను అంత తేలికగా వదులు కొనుటకు సిద్దంగా లేరు. ప్రభుత్వ ఫతకాలు వ్యక్తి గత ఆర్థిక సహాయంతో ప్రజలను నమ్ముకొన్నారు తప్ప చెప్పుకోదగ్గ అభివృద్ధి మార్క్ ను చూపించలేక పోయారు. ప్రతీ కుటుంబానికి ఆర్థిక సహాయం అన్న ఏకైక ఎజెండా తో మాత్రమే ముందుకు పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నట్టుండి మిత్రపక్షాలు తెరపైకి వచ్చాయి పాలేరు సీటును ఎక్కడ కమ్యూనిస్టు లకు కేటాయిస్తారో అన్న గుబులు కందాలకు ఉన్నప్పటికీ మనమే ఎన్నికల బరిలో ఉంటాము అన్న భరోసా మాత్రం కార్యకర్తలకు ఇస్తున్నారు. కమ్యూనిస్టు లకు ఆర్థిక సహాయం అందించైనా సరే వారికి మరో సీటు తీసుకొనండి అనే సలహతో పాలేరులో నేను పదిలం అనుకొంటున్నారని తెలుస్తోంది. ఇది ఇలా ఉంటే ఖమ్మం పట్టణం ఆనుకొని ఉన్న పాలేరు సిపిఎం కార్యచరణ కు అనువైన ప్రాంతం. అంతేకాకుండా అనేక కమ్యూనిస్టు పోరాటాలు, సాయుద తెలంగాణ పోరాటం కమ్యూనిస్టులకు నిలయం పాలేరు. ఎన్నో విజయాలు కూడ అందుకొన్న చరిత్ర పాలేరులో సిపిఎం కు ఉంది. రైతు కూలి సంఘాలతో మమేకం అయి బలమైన క్యాడర్ ని తమ్మినేని తయారు చేయగలిగారు. ఆ తరుణంలోనే యంపి గా ,యంయల్ గా పోటీ చేసినప్పుడు కార్యకర్తలను తయారు చేయగలరు. విద్యార్థి దశనుండి వెంకటవీరయ్య పాలేరులో విజయం సాధించి సిపిఎం కు పునాదులు బలంగా వేసి యువతను కదిలించగలిగారు. కాని కాలానుగుణంగా వచ్చిన రాజకీయ మార్పులకు అనుగుణంగా గ్లోబలైజేషన్ లో మారిన రాజకీయ పరిణామాలతో ఆర్థిక, కుల రాజకీయాలతో కమ్యూనిస్టు లు వెనక్కు నెడ్డబడ్డారు. తన ఉనికిని నిలబెట్టుకోటానికి తమ్మినేని పడరాని పాట్లు పడినాకాని ఫలితం లేకపోయింది. ఇప్పుడు అకస్మాత్తుగా కేసీఆర్ రూపంలో అందివచ్చిన అవకాశం తో పూర్వ వైభవం తెచ్చు కోవాలని కమ్యూనిస్టు కదనరంగంలోకి దూకుతున్నారు. దీనిలో ముఖ్యంగా సిపిఎం ముందు వరసలో ఉండి పాలేరు పై సిపిఎం దృష్టి పెట్టింది. ఎందుకంటే సిపిఐ భావజాలం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అనుకూలత వలన ఖమ్మంలో సిపిఎం కు అవకాశం లేదు. ఏకైక మార్గం పాలేరు మాత్రమే. అందునా ఖమ్మం నుండి కార్యకలాపాలకు పాలేరు మాత్రమే కేంద్ర బిందువు కాబట్టి తమ్మినేని పాలేరు పై పావులు కదుపుతొన్నారు. పాలేరులో అంతమాత్రంగా ఉన్న సిపిఎం పార్టీ పుంజుకొని బలమైన టి ఆర్ యస్ (బి ఆర్ యస్) ఓటుబ్యాంక్ ను గంపగుత్తగా సిపిఎం కు పడతాయా అన్నది మాత్రం సందేహమనే చప్పవచ్చు.ఈ సహస యాత్ర లో తనదైన ముద్రతో పాలేరు లో పాగా వేయటం కొరకు తమ్మినెని శ్రమించక తప్పదు అని చెప్పవచ్చు.!



ఏపార్టీవారైనా రెడ్డి సామాజిక వర్గం తనకు తోడుగా ఉంటుందని ,వైయస్ రాజశేఖర్ రెడ్డితో కాంగ్రెస్ కు ఉన్న అనుబంధం తో కాంగ్రెసు ఓట్లు నాకు పడతాయి అన్న బలమైన కాణంతో వైయస్సార్ కాంగ్రెస్ అధినేత షర్మిల బలంగా నమ్ముతున్నారు. ఆ కారణంగానే పాలేరును ఎంపిక చేసుకొన్నారు అని తెలుస్తోంది. దీనికి ఉదాహరణకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నుండి వైయస్సార్ కాంగ్రెసు తరుపున పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ ఓటరులు రాజశేఖర్ రెడ్డి పై అభిమానులు శ్రీనివాస్ రెడ్డి ని గెలిపించిన తీరును బలంగా నమ్ముతున్నారు. కాని ఆనాడు కాంగ్రెస్ సిపిఐ పొత్తు లో చేతిగుర్తు లేక పోవడం వైయస్సార్ కాంగ్రెసు కు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కలిసి వచ్చిన అంశం. కానీ ఈ నాడు పాలేరులో చేతిగుర్తు తో కాంగ్రెసు పోటీ లో ఉంటుంది. ఈ పరిణామాలు ఏమేరకు అనుకూలించి విజయాన్ని అందుకొంటొందో షర్మిల వేచిచూడక తప్పదు.!రాజశేఖర్ రెడ్డి పేరుని ,రెడ్డి సామాజిక వర్గం పై బలమైన నమ్మకం తో మాత్రమే పాలేరులో పోటీకి దిగుతున్నారు అని చెప్పవచ్చు.ఇది ఇలా ఉంటే ఎవరు అభ్యర్థి గా వస్తారో తెలియని అయోమయంలో కాంగ్రెస్ ఉంది అని చెప్పవచ్చు. దీని తో సంబందం లేకుండా నేను సైతం మీకు అండగా ఉన్నాను అని రాయల నాగేశ్వరరావు గారు కాంగ్రెస్ కార్యకర్తలకు బరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.! నూతన ఉత్తేజాన్ని ఇచ్చే ప్రయత్నం లో బియస్ పి రాష్ట్ర అద్యక్షుడు ఐఏఎస్ ప్రవీణ్ కుమార్ ధళిత భౌజనులను ఏకంచేసే ప్రయత్నంలో భాగంగా పాలేరులో ఏమేరకు ప్రభావితం చేయగలరో వేచిచూడాలి.

దీనికి అనుగుణంగా నే అనునిత్యం ప్రజలకు దెగ్గర అయ్యేపనిలో బియస్ పి జిల్లా అద్యక్షుడు అలిక వెంకటేశ్వర్లు ప్రయత్నం చేస్తుండగా బిజెపి మాత్రం తెలంగాణ రాజకీయ గాలిలో బలమైన అభ్యర్థి కోసం వేచిచూస్తుంది.!ఈ మొత్తం రాజకీయ క్రీడలో మిత్రపక్షాల పొత్తు ,కందాల ఉపేందరెడ్డి రాజకీయ భౌవితవ్యం ,షర్మిల రంగప్రవేశం ,ఓడినచోటే గెలిచి ప్రజల రుణం తీర్చుకోవాలన్న తుమ్మల పట్టుదల పాలేరు లో రాజకీయ ఆసక్తిని రేపుతోంది.!వీటన్నింటి పరిణామాలు పక్కన పెడితే ఇటీవల మునుగోడు లో జరిగిన ఎన్నికల తీరు,డబ్బు ప్రభావితంతోపాటు కుల రాజకీయాలు రోతపుట్టిస్తున్నాయి.ప్రజలు ఇదే అంశంపై చర్చించుకొం టున్నారు.తాత్కాలిక ప్రయోజనం తో ప్రజలను ప్రలోభ పెట్టి ఓటును రాబట్టే తీరు ప్రజలను ఆలోచింప చేస్తున్నా యి. పదిరూపాయలు పంచిపెట్టే రాజకీయలకంటే పది తరాలు గుర్తు పెట్టుకొనే అభివృద్ధి పై ప్రజలు దృష్టి పెడుతున్నారు. రాజకీయ మంటే ప్రజా సేవలో పైరవీలు, పదవులు ,డబ్బుకాదు భావిభారత పౌరులకు ముందు తరానికి బాటలు వేసే అభివృద్ధి కావలని ప్రజలు ఆకాంక్షించి ఆలోచించే రోజులు తప్పకుండా వస్తాయి. ఇదే నిజమైతే అభివృద్ధి ప్రదాత తుమ్మల ముందు వరసలో ఉంటారని చెప్పక తప్పదు. **లోడిగ వెంకన్నయాదావ్. సామాజిక వేత్త.పాలేరు**